www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 3 ఏప్రిల్ 2023
5
అన్నమయ్య



ప్రయివేట్ పాఠశాలలో పేద విద్యార్థులకు ఉచిత విద్య

రాయచోటి : పేద విద్యార్థులకు ఉచిత ప్రైవేట్ విద్య రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆదివారం కలెక్టర్ గిరీషా పిఎస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకర్లతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రయివేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలను కల్పించనుందని చెప్పారు. 2023-24 విద్యా సంవత్సరం నుంచి అన్ని అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలను కల్పించాలని పేర్కొన్నారు. జిల్లాలో 350 ప్రయివేట్ పాఠశాలలు ఉన్నాయని, 2295 మందికి పైగా ఒకటో తరగతిలో ప్రవేశాలు పొందే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు 106 మంది పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇంకా 2189 మంది పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందన్నారు. జిల్లాలోని ఉప విద్యా శాఖాధికారులు, మండల విద్యా శాఖాధికారులు, సంబంధిత ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను, విలేజ్ వార్డు సచివాలయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు సహాయం చేయాలన్నారు. ఈనెల 10 లోపు www.cse.ap.gov.in/RTE వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమీపంలో ఉన్న గ్రామ సచివాలయంలో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

నేటి నుంచి 'పది' పరీక్షలు

జిల్లా వ్యాప్తంగా 123 పరీక్ష కేంద్రాలు
పరీక్ష రాయనున్న 22,395 మంది విద్యార్థులు

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో సోమవారం నుంచి ఈనెల 17 వరకు నిర్వహించబోయే పదో తరగతి పరీక్షలకు జిల్లా అధికారులు సర్వం సిద్ధం చేవారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా రాయచోటి, రాజంపేట, రైల్వే కోడూరు, పీలేరు మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గలో జరిగా పది పరీక్షలకు జిల్లా అధికారులు సర్వం సిద్ధం చేశారు. జిల్లావ్యాప్తంగా 123 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. 22,935 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. ఇందులో బాలికలు 11,146, బాలురు 11,249 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్ష ఉదయం ఉదయం 9 : 30 గంటల నుండి 12 : 45 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు . విద్యార్థులు అరగంటకు ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఒక్క నిమిషం ఆలస్యమైన విద్యార్థులను అనుమతించమని అధికారులు చెబుతున్నారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులు, ఇన్విజిలేటర్లుకు సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గడియారాలు అనుమతులు లేవు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది. అలాగే పరీక్ష సెంటర్ల పరిసర ప్రాంతాల వద్ద జిరాక్స్ షాపులు కూడా మూసివేస్తున్నారు . పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు . జిల్లా వ్యాప్తంగా ఫ్లయింగ్ స్క్వాడ్ 16, సిట్టింగ్స్ స్క్వాడ్ 6, ఇన్విజిలేటర్లు 1260, అదనపు సిబ్బంది ఆరుగురిని ఏర్పాటు చేశారు.

ఆర్టీసీ బస్సులో ఉచితం

పదవ తరగతి పరీక్షలు నేపథ్యంలో పరీక్షలు రాసే విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవకాశం కల్పించింది. ఆర్టీసీ బస్సులలో విద్యార్థులు హాల్ టికెట్ చూపిస్తే ఉచిత ప్రయాణాన్ని కల్పించింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు వర్షం వ్యక్తం చేస్తున్నారు.

పగడ్బందీగా నిర్వహిస్తాం : డిఇఒ

కలెక్టర్ గిరిషా ఆదేశాల మేరకు సోమవారం నుంచి నిర్వహించబోయే పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని డిఇఒ పురుషోత్తమ్ పేర్కొన్నారు. ఎక్కడా మాస్ కాపీ జరగకుండా, సిసి కెమెరా నిఘాలో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.



పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న డిఇఒ పురుషోత్తమ్

కేంద్రాల వద్ద విద్యార్థుల కోసం ఎఎన్ఎంలును నియమించామని చెప్పారు. మౌలిక వసతులు ఏర్పాట్లు పూర్తి చేశాం. పది పరీక్షలు పగడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. . పరీక్ష కేంద్రాల వద్ద 44 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎవరైనా అవాంఛనీయ సంగతులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డిఇఒ పేర్కొన్నారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఆర్‌జెడి

పదవ తరగతి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి వీలుగా జిల్లాలో పరీక్షా కేంద్రాలలో ఉన్న వసతులపై కడప, అన్నమయ్య జిల్లాల పరిశీలకులు ఎం.వి. కృష్ణారెడ్డి ఆదివారం రాయచోటిలోని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. సోమవారం ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో రాసేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. నేలవారు పరీక్షలు ఎట్టి పరిస్థితుల్లో నిర్వహించరాదన్నారు. విద్యార్థులు పరీక్ష రాయడానికి బెంచీలు, తాగునీరు, వెలుతురు, ఫ్యాన్లు తప్పనిసరిగా పరీక్షా కేంద్రంలో ఉండాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా విద్యార్థులు వడదెబ్బకు గురి కాకుండా ఉండడానికి ఒఆర్ఎస్ ప్యాకెట్లు పరీక్ష కేంద్రాల్లో సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ఆయన రాయచోటి ఉప విద్యాశాఖ అధికారిని వరలక్ష్మి, పాల్గొన్నారు.

సింహ వాహనంపై సీతారామలక్ష్మణుల అభయం

ప్రజాశక్తి -ఒంటిమిట్ట

ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం రాత్రి శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీరాముడు సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటలకు వాహనసేవ ప్రారంభమై రాత్రి 9 గంటల వరకు వాహనసేవ జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం ఎనిమిది గంటలకు స్వామివారు వేణుగాన అలంకారంలో ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు ఉదయం 8 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఆలయంలో స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో స్వామి, అమ్మవార్లకు అభిషేకం చేశారు. సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరగనుంది. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఒ నటేష్ బాబు,





కోలాటం నిర్వహిస్తున్న కళాకారులు

డిఎఫ్ఒ శ్రీనివాస్, గోపాలరావు, సూపరింటెండెంట్లు పి.వెంకటేశయ్య, ఆర్సీ సుబ్రహ్మణ్యం, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనంజయ పాల్గొన్నారు.

ఒంటిమిట్ట కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు స్వామివారు వట పత్రశాయి అలంకారంలో ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం 8 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్కబ ?జనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామి వారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో స్వామి, అమ్మవార్లకు అభిషేకం చేశారు. సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్ బాబు, ఎఇఒ గోపాలరావు, సూపరింటెండెంట్లు పి.వెంకటేశయ్య, ఆర్‌సి సుబ్రహ్మణ్యం, టెంబపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బత్యాల చంగల్‌రాయుడు

నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేసిన జగన్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తాము అధికారంలోకి రాగానే యువతకు ఉద్యో గాలు భర్తీ చేస్తామని, ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రగల్బాలు పలికి అధికారంలోకి రాగానే జగన్ రెడ్డి ఉద్యోగాలు కల్పించడంలోనూ, పరిశ్రమలను స్థాపించడంలోనూ పూర్తిగా విఫలమై నిరుద్యోగులను నిలువునామోసం చేశారని కమిషన్ల కక్కుర్తితో పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు పరారవుతున్నాయని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్ రాయుడు విమర్శించారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి ఉద్యోగాలు లేక రాష్ట్రంలో మూడేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డట్లు పార్లమెంటు సాక్షిగా కేంద్రమంత్రి తెలిపారని అన్నారు. సిఎంఐఇ నివేదిక ప్రకారం 2019 ఏప్రిల్ నాటికి 4.0 శాతం ఉన్న నిరుద్యోగిత 2022 డిసెంబర్ నాటికి 7.7 శాతానికి పెరిగిందని అన్నారు. టిడిపి ఐదేళ్ల పాలనలో పరిశ్రమలు స్థాపించి 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని, అప్పటి వైసిపి మంత్రి మేకపాటి గౌతంరెడ్డి అసెంబ్లీలో తెలియజేశారని అన్నారు. నాలుగేళ్ల వైసిపి పాలనలో యువతకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో సమాధానం చెప్పాలని అన్నారు. టిడిపి హయాంలో రెండు సార్లు డిఎస్‌సి నిర్వహించి 18 వేల ఉద్యోగాలు కల్పించారని చెప్పారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వ పనుల్లో కాంట్రాక్టులు కల్పిస్తామన్న జగన్ రెడ్డి ఎన్ని కాంట్రాక్టులు ఇచ్చారో ఎంతమందిని కాంట్రాక్టర్లుగా తయారు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్లను రద్దుచేసి నిరుద్యోగుల పొట్ట కొట్టారని విమర్శించారు. జగన్ రెడ్డి అసమర్థ పాలన కారణంగానే యువత భవిత ప్రశ్నార్థకంగా మారిందని, ఇప్పటికైనా యువతను మోసం చేయడం మాని వెంటనే ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు చెన్నూరు సుధాకర్, మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, తెలుగు మహిళా నాయకురాలు అనసూయమ్మ, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రేవూరి వేణుగోపాల్, మిరియాల జ్యోతి, మైనారిటీ నాయకులు అబూబకర్, జడ శివ, జ్యోతి శివ పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్య స్పాన్సర్‌షిప్ కోసం దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

కేంద్ర ప్రాయోజిత పథకం కింద మిషన్ వాత్సల్య స్పాన్సర్‌షిప్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ భారతి తెలిపారు. ఆదివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ 18 ఏళ్లలోపు రక్షణ లేదా సంరక్షణ అవసరమైన పిల్లల కుటుంబాలు, పిల్లలకు ఆర్థిక, వైద్య, విద్య, అభివృద్ధి అవసరాలను తీర్చడానికి అనుబంధ మద్దతును అందించడం కోసం కేంద్ర ప్రాయోజిత పథకం మిషన్ వాత్సల్య క్రింద స్పాన్సర్‌షిప్‌ను షరతులతో కూడిన సహాయం అందిస్తారన్నారు. స్పాన్సర్‌షిప్ ద్వారా పిల్లలకు నెలకు రూ.4వేలు అందజేస్తారన్నారు. తల్లి వితంతువు, లేదా విడాకులు తీసుకున్న లేదా కుటుంబం విడిచిపెట్టిన పిల్లలు, అనాథ పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులతో జీవిస్తున్న పిల్లలు, తల్లిదండ్రులు ప్రాణాపాయ, ప్రాణాంతక వ్యాధికి గురైన పిల్లలు, తల్లిదండ్రులు ఆర్థికంగా, శారీరకంగా అసమర్థులు అయి పిల్లలను చూసుకోలేని పిల్లలు, ఏదైనా ప్రకృతి వైపరీత్యానికి గురైన పిల్లలు, బాల కార్మికులు, అంగవైకల్యం కలిగిన పిల్లలు, బాల యాచకులు తదితర పిల్లలకు స్పాన్సర్‌షిప్ ద్వారా సహాయం అందిస్తారన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు.

దళిత హక్కులకై ఉద్యమించాలి

ప్రజాశక్తి- రాయచోటి

దళితుల హక్కులపై ప్రతి దళితుడూ ఉద్యమించాలని డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవధి సుబ్బారావు పేర్కొన్నారు . ఆదివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో దళిత హక్కుల పోరాట సమితి అన్నమయ్య జిల్లా మహాసభలు నిర్వహించారు. మహాసభ ప్రతినిధుల సభకు ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు మండెం సుధీర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డిహెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కుల వివక్షత, దళితుల పైన దాడులు, హత్యలు, దళిత మహిళల మీద అత్యాచారాలు అత్యధికమయ్యాయని అన్నారు. దళితులకు రక్షణ కల్పించడంలో, దళిత హక్కులను పరిరక్షించడంలో, దళిత చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు. ఫలితంగా దళితుల అభివృద్ధి పట్ల దారుణ పరిస్థితి నెలకొందని ఉన్నారు. ఇలాంటి నేపథ్యంలో దళితులు దళిత సంఘాలు ఐక్యమై ఉద్యమాన్ని ఉధృతం చేయాలని అన్నారు.

జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రాయచోటి

జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం కొనసాగుతోందని అన్నమయ్య జిల్లా వైసిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే గడికోటగ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సంబేపల్లె మండలం గుట్టపల్లెలోని అంకిరెడ్డిగారిపల్లె, దళితవాడ, గుడియ వాండ్లపల్లెలలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, సర్పంచ్ పాల వెంకటరమణ నాయుడు లతోకలసి శ్రీకాంత్ రెడ్డి గడప గడప కు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పల్లెల్లో ప్రతి గడపకూ వెళ్లి ప్రజలకు అందుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు . మరింత మెరుగైన పాలన సాగించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను సీఎం జగన్ మూడన్నరేళ్ల కాలంలో తొంభై ఎనిమిది శాతానికి పైగా నెరవేర్చారన్నారు. మరింత మెరుగ్గా పాలన అందిస్తామని, ఇందుకు ప్రజల సహకారం, సూచనలు, సలహాలు అందివ్వాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ మహేశ్వరి భాయి, ఎంపిడిఒ నరసింహులు, మండల వ్యవసాయ సలహా అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, సర్పంచులు రఘునాథ రెడ్డి, అమరనాథ రెడ్డి, దండు నాగభూషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవపట్ల వెంకట్రామిరెడ్డి, ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి, మీసాల ఆంజనేయులు, రాళ్లపల్లె రవీంద్ర నాయుడు,కంబెల్ల ఆంజనేయులు, సహదేవ నాయుడు,ఉమా కుమార్, మోహన్ రెడ్డి,హేమసుందర్, వెంకట సిద్దారెడ్డి, అన్నారెడ్డి, వసంత శ్రీనివాసులు రెడ్డి, శెట్టిపల్లె యర్రపురెడ్డి బ్రహ్మానందరెడ్డి, లక్ష్మీకర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, రమణారెడ్డి, వాయల్పాటి ఆనంద కుమార్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శివయ్య, డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ బుల్లి వెంకట రమణ, శివారెడ్డి, గురిగింజకుంట అమరనాథ రెడ్డి పాల్గొన్నారు.

మౌలిక వసతులతో జగనన్న కాలనీని తీర్చిదిద్దుతాం

రాయచోటి టౌన్ : మౌలిక వసతుల కల్పనతో ఆదర్శ కాలనీగా నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీని తీర్చిదిద్దుతామని వైసిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ పేదల కోసం నిర్మిస్తున్న నారాయణరెడ్డి గారిపల్లె జగనన్న కాలనీలో 33/11 కె వి విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణపు భూమిపూజలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పేదల కోసం సుమారు 6500కు పైగా నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నామని చెప్పారు. పట్టణానికి చుట్టు పక్కల పదివేల ఇళ్లకు పైగా జగనన్న కాలనీలలో నిర్మిస్తున్నారని చెప్పారు. నారా యణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీలో భూగర్భ డ్రెయినేజీ, విద్యుత్ తదితర మౌలిక వసతులును కల్పించడం కల్పిస్తామన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణపు పనులను త్వరితగతిన చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, మాజీ జడ్పిటిసి గొర్ల ఉపేంద్రా రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, విద్యుత్ ఇఇ చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ సర్పంచ్ పూజల అలివేలమ్మ, ఎంపిటిసి రఘు, నియోజక వర్గ బిసి సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.



విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి భూమి పూజ చేస్తు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



కల్యాణం ఏర్పాట్లపై చర్చిస్తున్న టిటిడి ఇఒ, కడప జిల్లా కలెక్టర్

కోదండరాముడి కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు

- టిటిడి ఇఒ ఎ.వి. ధర్మారెడ్డి

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 5న ఒంటిమిట్టలో శ్రీసీతారాముల కల్యాణానికి జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని టిటిడి ఇఒ ఎ.వి. ధర్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కడప జిల్లా కలెక్టర్ విజయ్‌రామరాజుతో కలసి ఆయన కల్యాణానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. విబాగాల వారిగా జరుగుతున్న పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ కల్యాణం రోజున ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు. కల్యాణ వేదిక వద్ద భక్తులు గ్యాలరీల్లోకి ప్రవేశించే ముందే ముత్యంతో కూడిన తలంబ్రాలు, పసుపు కుంకుమ, అన్నప్రసాదం ప్యాకెట్ అందజేస్తామని చెప్పారు. భక్తులు ఎలాంటి తొందరపాటు లేకుండా వీటిని స్వీకరించి సంతృప్తికరంగా కల్యాణాన్ని దర్శించుకోవాలని కోరారు. ప్రజల కోసం మజ్జిగప్యాకెట్లు, తాగునీరు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎస్‌విబిసి సిఇఒ షణ్ముక్‌కుమార్, టిటిడి చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్‌రెడ్డి, విద్యుత్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, విజిఒ మనోహర్, డిప్యూటీ ఇఒలు నటేష-బాబు, సుబ్రహ్మణ్యం, గోవిందరాజన్, లోకనాథం, గుణభూషణ్‌రెడ్డి, అదనపు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సునీల్‌కుమార్ పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలిస్తున్న కమిషనర్ గంగాప్రసాద్

తాగు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

వేసవి దృష్ట్యా మంచి నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ తెలిపారు. ఆదివారం రాయచోటి మున్సిపాలిటీ నీటి సరఫరా వెలిగల్లు స్కీమ్ ఇంటెక్ వెల్, ఎగువ గొట్టివీడు మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.వెలిగల్లు ఇంటెక్ వెల్‌లో మోటర్ల పని తీరు అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను ు పరిశీలించారు.గొట్టివీడు నీటిశుద్ధి కేంద్రంలో నీటి శుద్ధి పై ఆరా తీశారు. క్లోరిన్, ఆలమ్ వంటివి సరైన మొతాదులో వాడాలని సిబ్బందికి సూచించారు .వేసవి దృష్ట్యా ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా పక్కా ప్రణాళిక చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, వెలిగల్లు వాటర్ స్కీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

సెలవు రోజుల్లో పనిచేయాలనడం సరికాదు

ప్రజాశక్తి- రాయచోటి

సెలవు రోజుల్లో కూడా పని చేయాలన్నడం సరికాదని ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలాజీ పేర్కొన్నారు .ఆదివారం స్థానిక ప్రతిభ జూనియర్ కళాశాలలో జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు పదవ తరగతి పరీక్షలు జరిగే పాఠశాలలకు ఆరు రోజుల పాటు సెలవు ప్రకటించి ఆ రోజులకు పరిహారంగా జాతీయ పండుగలు, ఆదివారాలు, పండుగ రోజుల్లో పాఠశాలలు పనిచేయాలని సూచించడం ఏమాత్రం సరి కాదని పేర్కొన్నారు. ఆ ఉత్తర్వులను సవరించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు లేకుండా యధావిధిగా సెలవులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ పదవ తరగతి నిర్వహణ ఖర్చులకు సంబంధించిన మొత్తాన్ని, అలాగే ఎస్ఎస్‌సి స్పాట్ వాల్యుయేషన్ రేట్లు కూడా పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మధుమతి, జిల్లా ప్రధానకార్యదర్శి నరసింహులు, జిల్లా కోశాధికారి రామేశ్వర్ ,జిల్లా ఉపాధ్యక్షులు గంగన్న, బాలరాజు, క్రిష్ణవేణి, జిల్లా కార్యాలయం ప్రముఖ్ రెడ్డి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు నరసింహులు, చెన్నక్రిష్ణ, కవిత పాల్గొన్నారు.

రమణీయం..రథోత్సవం





రథత్సోవాన్ని తిలకిస్తున్న చిన్నారులు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

శ్రీ పట్టాభిరామస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా 7వ రోజు ఆదివారం ఉదయం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతా లక్ష్మణ సమేత శ్రీరాముడి ఉత్సవర్లను శోభాయమానంగా అలంకరించి రథాన్ని అధిష్టించి తిరు మాఢవీధుల్లో ఊరేగించారు. రథోత్సవం ముందు భక్తులు రామనామ స్మరణ, డప్పు వాయిద్యాలు, భజన బృందాలు, కోలాటాలు, సంకీర్తనల నడుమ కోలాహలంగా నృత్యాలు చేశారు. అడుగడుగునా భక్తులు కర్పూరనీరాజనాలు అందించారు. అశేష సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి రథాన్ని తిరుమాడ వీధుల్లో విహరించి యథాస్థానానికి చేరిన తర్వాత స్వామివారిని తిరుచ్చిలోకి వేంచేపు చేసి హారతి ఇచ్చారు. అంతకుముందు వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి మూలవర్లకు తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన, మొదటి గంట, శాత్తుమొర కార్యక్రమాలు భక్తులకు కనువిందు చేశాయి. రథోత్సవం అనంతరం స్వామివారికి స్నపన తిరుమంజనం, కైంకర్యములు శాస్త్రోక్తంగా నిర్వహించారు కార్యక్రమంలో టిటిడి అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. **భక్తులకు అన్నదానం**..రథోత్సవం సందర్భంగా వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పట్టణంలోని పలువురు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక శ్రీ వాసవీ కల్యాణ మండపంలో లక్ష్మీనారాయణ శెట్టి, బజారువీధిలో కువైట్ శంకర, స్థానిక గాంధీ బస్టాండ్ వద్ద శ్రీ సాయినాథ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిటిడి అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బిటి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లి ప్రభుత్వ బిటి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డి. వెంకటశివారెడ్డి ఎం. టెక్, పిహెచ్‌డి చేసి ఆదివారం డాక్టరేట్ అందుకున్నారు. గత నెల 'బిగ్ డేటా క్లౌడ్ డ్రివన్ కంప్యూటేషనల్ ఫ్రేమ్ వర్క్ ఫర్ ఇంటలిజెన్స్ ట్రాన్స్పోరటేషన్ సిస్టం' అనే అంశం పై రీసెర్చ్ చేసి పిహెచ్‌డి డిగ్రీని ఎస్సీఎస్వీఎంవీ, కంచిపురం నుంచి అందుకున్నారు. బిటి కళాశాలలో చదువుకొని అదే



కళాశాలలో లెక్చరర్ గా 26 సవంత్సరాలుగా పని చేయుచున్నారు. తన విధి నిర్వహణతో అంచలంచెలుగా ఎదుగుతూ హెచ్ఓడిగా, కో-ఆర్డినేటర్ గా, ఎస్ ఎఫ్‌సి ఇన్‌ఛార్జిగా, ప్రిన్సిపాల్‌గా, వైస్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ సుదాకర్ రెడ్డితో పాటు తోటి అధ్యాపక, అద్యపకేతర సిబ్బంది ఆయన్ను అభినందించారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఖాదర్ బాషా

ఒక్క అవకాశంతో యువతకు మోసం

ప్రజాశక్తి-రాయచోటి

ఒక్క అవకాశం ఇస్తే న్యాయం చేస్తానని మాయ మాటలు చెప్పి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి యువతను మోసం చేశారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏటా జనవరి ఒకటో తేదీన జాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్భాలు పలికి నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు నోటిఫికేషన్లు లేక, రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం లేక యువత భవిత ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి యువతను మోసం చేయడం మాని వెంటనే ఉద్యోగాల జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దుద్యాల రమేష్ రెడ్డి, జయచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

నేడు అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-కంభంవారిపల్లి

రాయచోటి ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు సిడిపిఒ రాజమ్మ తెలిపారు. పీలేరు, కె.వి.పల్లి మండలాలకు సంబంధించి నాలుగు అంగన్వాడీ కార్యకర్తలు, ఏడు ఆయాలు, రెండు మినికార్యకర్త ఖాళీలకు సంబంధించి ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహిస్తారని, దరఖాస్తు దారులు హాజరు కావాలని సూచించారు.


షాజహాన్‌బాషాకు స్వాగతం పలుకుతున్న ప్రజలు

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వైఫల్యం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రజాసమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని టిడిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చీకలబైలు గ్రామ పంచాయతీ ఉగ్రానపల్లెని సందర్శించిన ఆయనకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలు గ్రామంలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. టిడిపి ఆయన స్పందిస్తూ తప్పనిసరిగా తమ గ్రామానికి బోరును వేయించి నీటి సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అధికార వైసిపి ప్రభుత్వం ప్రజా సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. కార్యక్రమం లో సర్పంచ్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ బి చిన్న రెడ్డప్ప, మాజీ సర్పంచ్ పి రెడ్డప్ప, మాజీ ఎంపీటీసీ ఎం రాజు, శ్రీకాంత్ రెడ్డి, సుబ్బిరెడ్డి, వై నరసింహులు, ఎం శంకర్ నాయుడు, బి రాజు కుమార్, శ్యామలమ్మ, కృష్ణవేణి, లక్ష్మి, సుబ్రహ్మణ్యం నాయుడు, పి లక్ష్మిదేవి, బి ప్రసాద్, సంపత్ పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలల్లో ఉచిత విద్యకు దరఖాస్తులు

ప్రజాశక్తి-పుల్లంపేట

రాష్ట్రంలోని అన్ని గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలలలో విద్యా హక్కు చట్టం-2009 లోని రూల్ -12(1)సి ప్రకారం ఒకటవ తరగతిలో 25శాతం సీట్లు ఉచితంగా పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఎంఇఒ రంగనాథయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి జిల్లాలోని 350 ప్రయివేట్ విద్యాసంస్థలలో దాదాపు 2300 మంది పేద విద్యార్థులకు జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రయివేట్ పాఠశాలల్లో అడ్మిషన్లు పొందడానికి అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలోని ఒకటవ తరగతిలో చేరబోయే విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 10వ తేదీ లోపల ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. మండలాల వారీగా అందుబాటులో ఉన్న సీట్ల వివరాలను ఆయా మండలాల ఎంఆర్‌సిలో ప్రదర్శించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు నేరుగా ఎంఆర్‌సికు వెళ్లి అక్కడే రిజిస్టర్ చేసుకునే అవకాశం కలదని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. **ములకలచెరువు :** 2023-2024 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వంచే గుర్తింపు పొందిన పాఠశాలల్లో 82 మంది విద్యార్థులకు ప్రయివేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందిస్తారనిఎంఇఒ వెంకటరమణ తెలిపారు. 1వ తరగతిలో చేరబోయే విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఈనెల 10వ తేది వరకు అవకాశం కల్పించిందని ఆయన పేర్కొన్నారు.


ఇదేంఖర్మ కరపత్రాలను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

అరాచక పాలనకు చరమగీతం

ప్రజాశక్తి-ములకలచెరువు

రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసిపికి చరమగీతం పాడాలని మండల టిడిపి కన్వీనర్ పాలగిరి సిద్ధ అన్నారు. నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ శంకర్ ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని బురకాయలకోటలో రాష్ట్రానికి ఇదేంఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని తెలిపారు. రెండుసార్లకు పైగా ఆర్‌టిసి చార్జీలు పెంచిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజా సంక్షేమ పాలన కొనసాగాలంటే, చంద్రబాబును మరల ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రామకృష్ణంరాజు, జెసిబి సుధాకర్, మౌలా, విజయ్, చెన్నకృష్ణ, కేశవులు, నాగమల్లయ్య, రమణాజులు, రమణమూర్తి, వెంకటస్వామి, జెవి.రమణ, సోము, కట్ట హరి, శివ, మురళీస్వామి, శ్రీనివాసులు, షామీర్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగింపు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బెంగళూరు రోడ్డు ఎపి మోడల్ స్కూల్ సమీపంలో ఉన్న సర్వేనంబర్ 245లో రోడ్డు పోరంబోకును ఆక్రమించుకుని నిర్మిస్తున్న నిర్మాణాలను స్థానిక రెవెన్యూ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా సర్వే నంబర్ 245 పోరంబోకు స్థలంలో ఆక్రమణ నిర్మాణాలు చేపట్టారన్నారు.దీంతో ప్రభుత్వ నిబంధనల మేరకు కూల్చి వేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పోరంబోకు స్థలాల్లో అనుమతులు లేకుండా నిర్మాణాలు, ఇతర కార్యకలాపాలు చేపట్టడం నేరమన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం : 'గడికోట'

ప్రజాశక్తి-కలకడ

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సంబేపల్లి మండలం గుట్టపల్లె పంచాయతీలోని ఆంకెరెడ్డి గారిపల్లె, బోదాని వడ్డపల్లె, హరిజన వాడ, గుదియావాండ్లపల్లె గ్రామాల్లో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీలక్ష్మి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి పోతిరెడ్డి రవీంద్ర నాయుడు, సర్పంచ్ పాల వెంకటరమణ నాయుడు లతో కలిసి శ్రీకాంత్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో మహేశ్వరిబాయి, ఎంపిడిఒ నరసింహులు, మండల వ్యవసాయ సలహా అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, సర్పంచులు రఘునాథ రెడ్డి, అమరనాథ రెడ్డి, దండు నాగభూషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవపట్ల వెంకట్రామిరెడ్డి, ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి, మీసాల ఆంజనేయులు, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

'సినిమా కథల్లో సెంటిమెంట్ కొరవడుతోంది'

సినీ నటులు భానుచందర్

ప్రజాశక్తి - పీలేరు

పాత తరం సినిమా కథ ల్లో సెంటి మెంట్ నిండు గా ఉండి ప్రేక్ష కుల హృద యా లను దోచుకునేవని, నాటి పాట ల్లోని సాహి త్యం కూడా గుండెల్లో దాచుకునేందుకు వీలుండేదని, ప్రస్తుత పరిస్థితుల్లో అవి కొరవడుతున్నాయని సినీ నటుడు మద్దూరి భానుచందర్ తెలిపారు. ఆదివారం పీలేరులో జరిగిన ఓ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో కాసేపు ముచ్చటించారు. తాను ఇప్పటివరకు 175 తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ చిత్రాల్లో



హీరోగానే కాకుండా పలు విభిన్న పాత్రల్లోనూ నటించానని చెప్పారు. అలాగే ప్రస్తుతం సంగీతం నేపథ్యంలో నిర్మిస్తున్న 'మ్యూజిక్ షాప్ మూర్తి' చిత్రంలో కలర్ ఫోటో ఫేమ్ సినిమా హీరోయిన్ చాందినీ చౌదరికి తండ్రిగా నటిస్తున్నానని చెప్పారు. దీంతోపాటు 'వార్‌మెన్, రాపిడ్ యాక్షన్‌మిషన్" చిత్రాల్లోనూ నటిస్తున్నట్లు తెలిపారు. సినిమా పరిశ్రమలో దర్శకులందరూ తనకు గురువులేనని, అందరూ తనకు ఇష్టమైన వారే అని అన్నారు. సినిమా పరిశ్రమలో మీ వారసులు ఎవరైనా ఉన్నారా లేక వస్తున్నారా అని అడిగిన మరో ప్రశ్నకు సమాధానం గా తన పెద్ద కుమారుడు జయంత్ ను తన దర్శకత్వంలో హీరోగా పరిచయం చేయనున్నట్లు చెప్పారు. అందుకు మంచి కథ కోసం చర్చిస్తున్నానని అన్నారు. రెండో కుమారుడు నిశాంత్ డాక్టరుగా వైద్యవృత్తిలో ఉన్నాడని పేర్కొన్నారు.



ఢిల్లీ బయల్దేరిన కార్మికులు

హక్కుల సాధన కోసం చలో ఢిల్లీ

ప్రొద్దుటూరు : సమస్యల పరిష్కారాన్ని కోరుతూ స్థానిక మున్సిపల్ సంఘ కార్మికులు ఆదివారం సాయంత్రం ఢిల్లీకి బయలుదేరారు. కనీస వేతనం ఇవ్వాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించాలని, కారుణ్య నియామకం చేపట్టాలని కోరుతున్నారు. కొంతకాలంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. సంఘ గౌరవ అధ్యక్షులు సత్య నారాయణ, సంఘ కార్యదర్శి సాల్మన్, రవికుమార్, ప్రమీలమ్మ, గుర్రమ్మ, రవణమ్మ, రమాదేవి, నీతమ్మ ఢిల్లీకి వెళ్లారు.

రోడ్లు బురదమయం

ప్రజాశక్తి - చాపాడు

గత వారంలో పడిన వర్షాలకు ప్రధాన రహదారులు, గ్రామీణ ప్రాంత రోడ్లు బురదమయంగా మారాయి. లోతట్టు ప్రాంతాలు, గ్రామీణ రహదారులు మాత్రం వర్షం నీటితో నిలుస్తూ బురదమయంగా మారుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు, ఖాళీ స్థలంలో వర్షపు నీరు నిలిచి, మురికిగా తయారవుతున్నాయి. చియ్యపాడు, చిన్నగురువలూరు పశు వైద్యశాల భవనాలు వర్షానికి ఉరుస్తున్నాయి. వాటి ఆవరణలు నీటితో నిండాయి. చాపాడు ఉర్దూ హైస్కూల్లో వర్షపునీరు అధికంగా నిలుస్తోంది. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆవరణలో లోతట్టు ప్రాంతాలను గుర్తించి, వర్షపు నీరు నిలువకుండా ఉపాధి హామీ పథకం ద్వారా మట్టిని తొలగించి, మొక్కల పెంపకాన్ని చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. గుంత చియ్యపాడు గ్రామంలో రహదారులు చాలా అధ్వానంగా ఉన్నాయి. రోడ్లపై ఇంటి అవసరాలకు ఉపయోగించిన వ్యర్థ నీటిని వదులుతున్నారు.


గుంత చియ్యపాడులో అధ్వానంగా ఉన్న రహదారి

నేడు గాలివీడు మండల సమావేశం

గాలివీడు : మండల సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సభ భవనంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శేఖర్‌నాయక్ తెలిపారు. ఎంపిపి అధ్యక్షులుగా జరిగే సమావేశానికి జడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు హాజరు కావాలని పేర్కొన్నారు.

వాహనాల వేలం..

మదనపల్లె అర్బన్: మదనపల్లి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ గతంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ నేరాలలో సీజ్ చేసిన వాహనాలకు సోమవారం ఉదయం 10 గంటలకు వేలం వేయనున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ పి.శ్రీహరిరెడ్డి తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్, సమక్షంలో ఎస్ఇబి స్టేషన్‌లో బహిరంగ వేలం నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగల వారు దరఖాస్తు రుసుము చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

'పది' పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు ఎంఇఒ రెడ్డిశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి పరీక్ష కేంద్రం నుంచి పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. విద్యార్థులు 9 గంటలకు పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. **పుల్లంపేట :** మండల పరిధిలో సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్ఐ సుబ్బారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ పరీక్ష పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూముల వద్ద సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, ప్రశ్నాపత్రాలు పరీక్ష సెంటర్ల వద్దకు తీసుకు వెళ్లేటప్పుడు పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందన్నారు.144 సెక్షన్ అమలులో ఉన్నందున బయట వ్యక్తులు ఎవరు పరీక్ష కేంద్రాల ఆవరణలో తిరగకూడదని అలా కనిపిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోస్టల్ ఎటిఎం సేవలు పునరుద్ధరణ

ప్రొద్దుటూరు : స్థానిక మున్సి పల్ రోడ్డులో ఉన్న ప్రధాన పోస్టల్ ఎటిఎం సేవలు పునరుద్ధరణ చేశామని పోస్ట్ మాస్టర్ సుబ్బా రాయుడు తెలిపారు, ఎటిఎంలో సాంకేతిక కార ణాల వల్ల కొద్దిరోజులుగా అది పని చేయలదన్నారు. సాంకేతికలోపాలను సరిచేశామన్నారు. ఇక నుంచి పోస్టల్ ఖాతాదారులు ఎటిఎం సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఎన్నికలు ఎప్పుడు జరిగినా విజయం మాదే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా టిడిపిదే విజయమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. ఆదివారం రూరల్ పరిధిలోని ఆచారి కాలనీలో ఆయన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. పట్టభద్రులు సమగ్రమైన పరిపాలన అందించే నాయకుడు చంద్రబాబు అని గుర్తించారన్నారు. వైసిపి ఎమ్మెల్యేలు కూడా పరిపాలన విసుగు చెంది టిడిపి అభ్యర్థికి ఓటేశారని అన్నారు. కార్యక్రమంలో మార్తల వీర ప్రతాపరెడ్డి, మార్తల సుబ్బారెడ్డి, జిసి పుల్లయ్య, కృష్ణారెడ్డి, ఉండేల ఓబుల్‌రెడ్డి, స్టోర్ వెంకటేష్, దేశిరెడ్డి గురువిరెడ్డి, ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబులరెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, తమ్మిశెట్టి సురేంద్ర, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న డ్రైవర్

ప్రజాశక్తి - వేంపల్లె

చక్రాయపేట మండలంలోని దేవరగుట్టపల్లెకు చెందిన వెంకటరమణ అనే వ్యక్తి పోగొట్టుకున్న రూ.50 వేలు నగదును జీపు డ్రైవర్ అందజేసి తన నిజాయితీని చాటుకున్నారు. దేవరగుట్టపల్లెకు చెందిన వెంకటరమణ ఆదివారం రూ.50వేలు డబ్బు తీసుకొని రాయచోటి-వేంపల్లెకు తిరిగే నాగులగుట్టపల్లెకు చెందిన జీపులో ఎక్కాడు. డబ్బు ఉన్న బ్యాగును జీపులోనే మరిచిపోవడంతో పెద్ద రెడ్డయ్య అనే జీపు డ్రైవర్ ఆ బ్యాగ్‌ను చక్రాయపేట ఎస్ఐ మల్లికార్జునరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బ్యాగు పోగొట్టుకున్న వ్యక్తి వివరాలను తెలుసుకొని వెంకటరమణకు దాన్ని ఎస్ఐ, పోలీసుల సమ క్షంలో అందజేశారు. డ్రైవర్ నిజాయితీ హర్షణీయమని ఎస్ఐ మల్లికార్జునరెడ్డి అన్నారు. బాధితుడు కూడా పోలీసులకు, డ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

జన జీవనానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలో ఎక్కడ ఎక్కడ పెడితే అక్కడ వాహనాలు ఆపి జనజీవనానికి ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పులివెందుల డిఎస్‌పి శ్రీనివాసులు హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఆయన పర్యవేక్షించారు. రోడ్డుమీద ఆపిన వాహనాల డ్రైవర్లతో డిఎస్‌పి మాట్లాడుతూ రోడ్డుకు పక్కన వాహనాలు ఆపడం వల్ల జనజీవనానికి ఇబ్బంది జరుగుతుందని, ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపితే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అలాగే ట్రాఫిక్ సమస్యల వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, దీన్ని పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి డిఎస్‌పిని కోరారు.

వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌కు చెక్కు అందజేత

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందులలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌కు వైఎస్ జగనన్న దళ అధ్యక్షులు దొండ్లవాగు భవ్య రూ.99,999 చెక్కును ఆదివారం క్లబ్ అధ్యక్షులు మాచిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, మురళికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ పెస్‌క్లబ్ సిద్ధాంతాలు నచ్చడంతో ఈ మొత్తాన్ని ఇచ్చానన్నారు. పాత్రికేయులు కలిసికట్టుగా పని చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పులివెందులలో ప్రెస్‌క్లబ్ మొదటసారిగా ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. అనంతరం ప్రెస్‌క్లబ్ తరపున చంద్రమోహన్‌రెడ్డి, మురళి ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి ఒంటిపూట తరగతులు

ప్రజాశక్తి-కడప అర్బన్

డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వ విద్యాలయంలో ఈనెల 3నుంచి ఒంటిపూట తరగతులు నిర్వహిస్తున్నట్లు విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి. సురేంద్ర నాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొ న్నారు. పరిపాలన విభాగం 10 నుంచి 5 గంటల వరకు పనిచేస్తుందన్నారు.

అమ్మవారికి ఆభరణాలు వితరణ

ప్రజాశక్తి - ఖాజీపేట

చెన్నూరు రెడ్డి గారి వీధికి చెందిన గంగ సాని నారాయణమ్మ, గంగ సాని శేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు గంగసాని శివారెడ్డి మండలంలోని దుంపలగట్టు అంకాలమ్మ విగ్రహానికి వెండి కిరీటం, చెవులకు భరణాలు, కళ్ల వస్తువులను ఆదివారం వితరణ చేశారు. వాటిని టిడిపి సీనియర్ నేతలు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


జ్ఞాపికలు అందుకున్న విద్యార్థులతో భానుచందర్

ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యం ముఖ్యం

ప్రజాశక్తి-పీలేరు

మార్షల్ ఆర్ట్స్ వలన ఆత్మ రక్షణతో పాటు మన శరీరంలోని అన్ని అవయవాలను ఆరోగ్యంగా ఉంచి, బాహ్య సౌందర్యాన్ని అందిస్తుందని బ్లాక్ బెల్ట్ సినీ నటులు భానుచందర్, పీలేరు మాజీ ఎమ్మెల్యే జివి శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక కొత్తపల్లి రోడ్డులోని కెఆర్ ఫంక్షన్ హాల్లో మార్షల్‌ఆర్ట్స్ లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకునేవారు చెడు అలవాట్లకు దూరమౌతారని అన్నారు. శరీరంలో అంతర్భాగాలన్నీ ఆరోగ్యంగా వృద్ధి చెంది, తేజస్సు పెరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన కరాటే విద్యార్థులకు బంగారు, వెండి పతకాలు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో హైదరాబాదుకు చెందిన చీఫ్ ఎగ్జామినర్ సయ్యద్ మాస్టర్, పీలేరుకు చెందిన దాము మాస్టర్, బ్లాక్ బెల్టీస్ మదనపల్లి వాసులు గోపి, ఆకాష్, రాంచరణ్, కందూరుకు చెందిన అఫ్సర్, పీలేరుకు చెందిన తనుశ్రీ, సుహేల్, సోమేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మట్టలాదివారపు ఆరాధన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలో స్వర్గీయ జాకబ్ చాంబర్లీన్ నిర్మించిన చారిత్రాత్మక సిఎస్ఐ జెసిఎం చర్చి ఆలయంలో ఆదివారం మట్టలాది వారపు ప్రత్యేకత ఆరాధనను ఘనంగా నిర్వహించారు. స్థానిక మిషన్ కాంపౌండ్ వద్ద అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రత్యేకంగా పూలతో అలంకరించిన మట్టలను చేతపట్టి ప్రత్యేక గీతాలు పాడుకుంటూ పట్టణం నడిబొడ్డున ఉన్న సిఎస్ఐ జెసిఎం ఆలయానికి ర్యాలీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ రెవరెండ్ సునీల్ వర కుమార్ మాట్లాడుతూ ప్రజలను మోక్షమార్గంలో నడిపించేందుకు ప్రభువైన ఏసుక్రీస్తు నరావతార రూపంలో ఈ లోకానికి ప్రవేశించారని వివరించారు. అధ్యంతం ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ ప్రత్యేక ఆరాధన భక్తులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో చర్చి సెక్రటరీ జెఇ భక్తవత్సలం, ట్రెజరర్ ఆనంద్, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మన్సూర్ అలీఖాన్

కర్ణాటకలో కాంగ్రెస్‌దే విజయం

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని డిసిసి మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీఖాన్ పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్నాటక ఎన్నికల్లో వైసిపి, టిడిపి రెండు పార్టీలు బిజెపి మీద తమ విధేయత చాటుకుంటాయా లేదా అన్న దానిపై సస్పెన్స్ పెరుగుతోందని అన్నారు. ఇప్పటికే ఈ రెండు పార్టీల్ని బిజెపి నేతలు సంప్రదించారని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ పేర్కొన్నారని అన్నారు. దేశాన్ని సర్వనాశనం చేసిన కేంద్ర ప్రజా వ్యతిరేక బిజెపి పాలనలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు అనేక సమస్యల సుడిగుండంలో చిక్కుకొని ఆకలి దప్పికలతో అల్లాడుతుంటే బిజెపికి మద్దతు ఇస్తామని చెప్పే పార్టీలకు కొంతైనా జ్ఞానముందా అని ప్రశ్నించారు. వచ్చే నెల జరిగే కర్ణాటకఎన్నికల్లో 135నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఘనవిజయం సాధిస్తారని ఆయన ఆశావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిసిసి మైనార్టీ కార్యదర్శి యహియా బాష, పట్టణ మైనారిటీ అధ్యక్షుడు, విక్టోరియా మన్సూర్, మైనార్టీ నేతలు హాఫీజుల్లా, వసీం పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన విశ్రాంత ఉద్యోగులు

విశ్రాంత ఉద్యోగుల సంఘ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కలికిరి

విశ్రాంత ఉద్యోగుల సంఘం అభివృద్ధికి కలిసికట్టుగా ముందుకు రావాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి సురేంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం కలికిరి ఎం ఆర్‌సి ప్రాంగణంలో విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యదర్శి సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ కలికిరి మండల విశ్రాంత ఉద్యోగ సంఘం ప్రభుత్వ గుర్తింపు కొరకు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. పతి ఒక్కరూ పాన్ కార్డుకు ఆధార్ లింక్ చేసుకోవాలని, 10 సంవత్సరాలు నిండిన ఆధార్ కార్డును గ్రామ సచివాలయంలో కొత్త జిల్లా పేరుతో మార్పుచేసి, ఏవైనా చిరునామా మార్పులు ఉంటే చేసుకోవాలని తెలిపారు. అధ్యక్షుడు వై.ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ మే నెలలో మాస్టర్ హెల్త్ చెకప్ డాక్టర్ల వద్ద చేయించుకోవాలని, వైద్యులు ఇక్కడికే వస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎం.సుబ్బరాజుశెట్టి, డి.నారాయణ, సి.సత్య నారాయణరావు, టి.సరోజమ్మ, ఎం.కాంతమ్మ, పి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర ఓ కుట్ర : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

లోకేష్ చేస్తున్న పాదయాత్ర ఓ అబద్ధం, తన తండ్రి చంద్ర బాబును ముఖ్యమంత్రిగా చేసేందుకు కుట్రలో భాగమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఆదివారం ఏర్పాటు చేసిన డ్వాక్రా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2019లో చంద్రబాబు ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగి చెంది, అరాచక పాలన వద్దనుకుని వైసిపికి పట్టం కట్టారన్నారు. జగన్ పాదయాత్రకు లోకేష్ పాదయాత్రకు చాలా తేడా ఉందన్నారు. లోకేష్ ఎందుకు పాదయాత్ర చేస్తున్నారో ప్రజలకు వివరించాలన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో అప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ రాణి, ఎంపిపి శేఖర్ యాదవ్, మాజీ ఉప ఎంపిపి రాజారాంరెడ్డి, ఎంపిడిఒ ఉపేంద్రరెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, వైసిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 3 ఏప్రిల్ 2023
5
వైఎస్ఆర్



నేడు కడప బార్ అసోసియేషన్ ఎన్నికలు

ప్రజాశక్తి - కడప

కడప బార్ అసోసియేషన్ (న్యాయవాదుల సంఘం) ఎన్నికలు ఎన్నికలు ఈనెల 3న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారి కె. నిరంజన్ కుమార్ తెలిపారు. పోలింగ్ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు. పోలింగ్ అనంతరం సాయంత్రం 4.30 గంటల నుండి కౌంటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. **ఎన్నికల బరిలో వీరే...** కడప బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్ష పదవి పోటీలో బి. గుర్రప్ప నాయుడు, జీ.వి. రాఘవరెడ్డి నిలిచారు. ఉపాధ్యక్ష పదవికి పోటీలో పి.ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ, పి చంద్రమోహన్, ఎ. ఉమాదేవి ఉన్నారు. ప్రధాన కార్యదర్శి పదవి పోటీలో వి. చంద్రవదన, వై. టి. జె. కెనడి ఉన్నారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష, జనరల్ సెక్రటరీ ఈ మూడు పదవులకు ఈ నెల 3వ తేదీన ఎన్నికలు జరగనున్నట్లు ఎన్నికల అధికారి కే. నిరంజన్ కుమార్ తెలిపారు.

పకడ్బందీగా పబ్లిక్ పరీక్షలు

పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలి

జిల్లా విద్యాశాఖాధికారి వై.రాఘవరెడ్డి వెల్లడి



ప్రజాశక్తి - కడప ప్రతినిధి

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తాం. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాం. కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లాకు చెందిన పలు విభాగాలకు చెందిన అధికారులతో సమావేశం నిర్వ హించాం. కలెక్టర్ ఆదేశానుసారం ఆయా అధికారులకు అప్పగించిన బాధ్యతల మేరకు కట్టుదిట్టంగా నిర్వహిస్తాం. ఇందులో భాగంగా జిల్లాలోని 146 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేయడం దగ్గర నుంచి ఇన్విజిలేటర్ల నియామకం, సిట్టింగ్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్ నియామకాల వరకు అన్ని ఏర్పాట్లనూ పూర్తి చేశామంటున్న జిల్లా విద్యాశాఖాధికారి వై.రాఘవరెడ్డితో ప్రజాశక్తి ముఖా ముఖి..

ముఖా ముఖి..

పరీక్షల షెడ్యూల్‌ను తెలపండి?

ఏప్రిల్ మూడు నుంచి 18వ తేదీ వరకు పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. ఇందుకు అనుగుణంగా జిల్లావ్యాప్తంగా 146 సెంటర్లను ఎంపిక చేశాం. వీటిని మూడు కేటగిరీలుగా విభ జించాం. ఏ కేటగిరీ సెంటర్లుగా 84, బి కేటగిరీ సెంటర్లుగా 59, సి కేటగిరి సెంటర్లుగా 03 గుర్తించడమైంది. సెంటర్ల ఎంపిక చేయ డంతోపాటు నిర్వహణాపరమైన ఏర్పాట్లను పూర్తి చేశాం.

టెన్త్ విద్యార్థుల వివరాలు చెప్పండి?

జిల్లాలోని 36 మండలాల పరిధిలోని 589 పాఠశాలలకు చెందిన 27,211 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికితోడు ఓఎస్ ఎస్‌సి కింద 91 మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ఈలెక్కన జిల్లా వ్యాప్తంగా 27,302 మంది విద్యార్థుల్లో 973 మంది ప్రయి వేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉన్నారు.

పరీక్షల నిర్వహణ సన్నద్ధత ఎలా ఉంది.?

టెన్త్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడంలో భాగంగా 16 కీలక విభాగాలకు చెందిన జిల్లా ఉన్నతాధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. వీరందరికీ సంబంధిత బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. ఇందులో ఎపిఎస్‌ఆర్‌టిసి దగ్గర నుం చి డిఎంహెచ్ఓ, ఎపిట్రాన్స్‌కో విభాగాల నుంచి ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నాం.

పబ్లిక్ పరీక్షల ఏర్పాట్ల గురించి తెలపండి?

టెన్త్ పరీక్షల నిర్వహణకు సంబంధించి 146 సెంటర్లను ఏర్పాటు చేశాం. ఇందులో 146 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు, 146 చీఫ్ డిపార్టుమెంటల్ ఆఫీసర్స్, 03 అడిషనల్ డిపార్టుమెంట్ ఆఫీసర్స్,09 మంది కస్టోడియన్ అపాయింట్‌మెంట్ ఫర్ స్టోరేజ్ పాయింట్స్, 03 కస్టోడియన్స్ ఫర్ సి కేటగిరీ సెంటర్స్, 1437 మం ది ఇన్విజిలేటర్లు, 146 మంది సిట్టింగ్ స్క్వాడ్స్, ఏడుగురు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయడమైంది.

సెన్సిటివ్ కేంద్రాల గురించి తెలపండి?

ఎనిమిది సెన్సిటివ్ (ట్రబుల్) సెంటర్లను గుర్తించాం. ఇందులో పెండ్లిమర్రి మండలం నందిమండలం జడ్‌పిహెచ్ఎస్, బి. మఠం జడ్‌పిహెచ్ఎస్ (బాయిస్), కమలాపురం జడ్‌పిహెచ్ఎస్ బాయ్స్, చాపాడు జడ్‌పిహెచ్ఎస్, దువ్వూరు జడ్‌పిహెచ్ఎస్, కొండా పురం జడ్‌పిహెచ్ఎస్, వేంపల్లి జడ్‌పిహెచ్ఎస్, చక్రాయపేట కెజి బివి సెంటర్లను గుర్తించడమైంది. వీటికి సంబంధించిన జాగ్రత్తలు సైతం తీసుకోవడమైంది.

టెన్త్ పరీక్షార్థులకు మీరిచ్చే సూచనలేమిటి?

టెన్త్ విద్యార్థులు ఉదయం 8.30 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. గంట సమయం ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఇళ్ల దగ్గర బయల్దేరాలి. అప్పుడే సకాలంలో సెంటర్‌కు రాగలరు. వారి హాల్‌టికెట్ల నెంబర్ల ఆధారంగా పరీక్షా గదులకు చేరుకోవాలి. ప్రశాంత వదనంతో పరీక్షలు రాయాలి. పరీక్షా కేంద్రా ల దగ్గర తాగునీటి, మెడికల్ సదుపాయాలను ఏర్పాటు చేయడమైంది.

నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు

నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

ఆర్టీసీ ఉచిత ప్రయాణానికి అవకాశం



పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న పరిశీలకులు ఎం.వి. కృష్ణారెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం నుంచి ఈనెల 18 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక్క క్షణం ఆల స్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదు. చీఫ్, డిపార్ట్మెంట్లు ఇన్విజిలేటర్లు ఎవరు తమ మొబైల్ ఫోన్లను ఎగ్జా మినేషన్ సెంటర్లోకి తీసుకు వెళ్లడానికి వీలు లేకుండా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఎవరైనా తీసుకుని వచ్చినట్లయితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. పరీక్ష రాసే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండే విధంగా అన్ని సౌక ర్యాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకున్నారు. జిల్లాలోని 146 పరీక్షా కేంద్రాల్లో 27,211 మంది రెగ్యులర్ విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో అబ్బాయిలు 14,107, అమ్మాయిలు 13,104 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. ఆర్టీసీ అధికారులు పదవ తరగతి విద్యా ర్థులు హాల్ టికెట్ చూపిస్తే ఉచిత ప్రయాణానికి అవ కాశం కల్పించారు. చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 146 మంది, అడిషనల్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ ముగ్గురు, ఇన్విజిలేటర్స్ 1,437, ఫ్లయింగ్ స్పాట్స్‌ను నియమించారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- కడప, అన్నమయ్య జిల్లాల అబ్జర్వర్ ఎం.వి. కృష్ణారెడ్డి

2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, మాస్ కాపీయింగ్ కు పాల్పడితే చర్యలు తప్పవని కడప, అన్నమయ్య జిల్లాల పరిశీలకులు ఎం.వి. కృష్ణారెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఆదివారం నగరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జయ నగర్ కాలనీలో పరీక్షా కేంద్రాన్ని, ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షా సమయానికి ఒక గంట ముందు పరీక్షా కేంద్రాన్నికి చేరుకోవాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక్క క్షణం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడదని పేర్కొన్నారు. చీఫ్, డిపార్ట్మెంట్లు ఇన్విజిలేటర్లు ఎవరు తమ మొబైల్ ఫోన్లను ఎగ్జామినేషన్ సెంటర్లోకి తీసుకురాకూడదన్నారు. కార్యక్రమంలో కడప మండల విద్యాశాఖ అధికారి పాలెం నారాయణ పాల్గొన్నారు.

పటిష్ట బందోబస్తు : ఎస్‌పి

ఈ నెల 3 నుంచి 18 వరకు రోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్‌పి అన్బురాజన్ పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎఎస్‌పి స్థాయి అధికారులను ప్రత్యేకంగా ఇన్‌ఛార్జులుగా నియమించామని తెలిపారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు, సమాధాన పత్రాలు తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు.



నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన కమిటీ సభ్యులు

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని కాగితాలపెంటలో ఉన్న కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో జనాతుల్ ఉలమా కమిటీ స్థాపకులు, కార్యదర్శి మౌలావి మొహమ్మద్ అలీ రాసిది ఆధ్వర్యంలో ఇమామ్, మౌజన్లకు ఆదివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.. ముఖ్య అతిముఖ్య అతిథులుగా మౌలావి ఇందాదుల్లాహ్ నిజామి, ఎం.ఎం హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ మహబూబ్ పీర్, జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.డి తాహిర్, వైసిపి నేత సుభాన్ బాషా, మౌలావి బాసీర్ అంబాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరేళ్లుగా రంజాన్ మాసంలో జనాతుల్ ఉలమా కమిటీ ఆధ్వర్యంలో ఇమామ్, మౌజన్లకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. కమిటీ ఆధ్వర్యంలో ఇమామ్, మౌజన్లకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం, పేద ప్రజలకు ఉచితంగా ఖత్నా కార్యక్రమలు నిర్వహించడం అభినందనీయని తెలిపారు. యావతు ప్రపంచంలో ఉన్న ముస్లిం అందరికి ఖురాన్ నుంచి వచ్చే సందేశం చేరుతుం దంటే ఇమామ్‌ల కృషి అని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఇమామ్, మౌజన్లను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మౌలావి అబ్దుల్ రెహమాన్, మౌలావి ముఫ్తీ మసీవుల్లాహ్, ప్రభుత్వ ఖాజి సిరాజుద్దీన్ బుఖరి,సంఘ సేవకులు అక్రమ్ పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి వల్లూరు



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో శ్రీఅంకా లమ్మదేవి తిరుణాల సందర్భంగా అన్నదానాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలు కల్గిన ఆలయం పెద్ద అంకిరెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, చిన్నఅంకిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వి.రవికుమార్ రెడ్డి, పి.విశ్వనాథ్ రెడ్డి, సుమతి, సునీల్, సుధ పాల్గొన్నారు.

పరీక్షలు ధైర్యంగా రాయండి

కడప అర్బన్ : భయపడకుండా విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర కోశాధికారి, వైసిపి జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్. ఐ. శివా నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం గిరిజన గురుకుల పాఠశాలలో 10 వ తరగతి పరీక్షలు రాసే బంజారా అమ్మాయిలకు పరీక్షా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మార్కులు తెచ్చుకుని, ఉన్నత చదువులు చదివి, గిరిజనులు విద్య, ఉపాది, పారిశ్రామికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ పోటీ తత్వంలో ఎదురుకొనేలా ఉన్నత చదువులు చదవాలని, తల్లి తండ్రులకు సమాజంలో మంచి పేరు తెచ్చి పేదరికంను నిర్మూలించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సావిత్రి భాయ్, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట స్వామి నాయక్, నాయక్, పాఠశాల ఉపాధ్యాయురాలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

అతివేగం ప్రమాదకరం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మనోహర్‌బాబు

కడప : అతివేగం ప్రమాదకరమని, వాహనాలు నడిపేవారు ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పక పాటించాలని సి ఎస్ ఐ సెంట్రల్ చర్చ్ కార్యదర్శి మనోహర్ బాబు అన్నారు. రాయల్ రషీద్ ఆధ్వర్యంలో ముద్రించిన ట్రాఫిక్ నిబంధన పత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో యువత ద్విచక్ర వాహనాలు అతి వేగంగా నడపడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని, అతివేగం ప్రమా దకరమని గుర్తించుకొని అందుకు అనుగుణంగా ట్రాఫిక్ నిబంధనలను అనుసరించి వాహనాలను నడపాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఆర్ సంస్థ కరిముల్లా, అమీనా దేవి, రాజ్ దేవ్ కుమార్, కరీం బాబా పాల్గొన్నారు.

కోదండరాముడి కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు

- టిటిడి ఇఒ ఎ.వి. ధర్మారెడ్డి



కల్యాణం ఏర్పాట్లపై చర్చిస్తున్న టిటిడి ఇఒ, కలెక్టర్

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 5న ఒంటిమిట్టలో శ్రీసీతారాముల కల్యాణానికి జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని టిటిడి ఇఒ ఎ.వి. ధర్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కలెక్టర్ విజయ్‌రామరాజుతో కలసి ఆయన కల్యాణానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. విభాగాల వారిగా జరుగుతున్న పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ కల్యాణం రోజున ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు. కల్యాణ వేదిక వద్ద భక్తులు గ్యాలరీల్లోకి ప్రవేశించే ముందే ముత్యంతో కూడిన తలంబ్రాలు, పసుపు కుంకుమ, అన్నప్రసాదం ప్యాకెట్ అందజేస్తామని చెప్పారు. భక్తులు ఎలాంటి తొందరపాటు లేకుండా వీటిని స్వీకరించి సంతృప్తికరంగా కల్యాణాన్ని దర్శించుకోవాలని కోరారు. ప్రజల కోసం మజ్జిగప్యాకెట్లు, తాగునీరు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ కల్యాణానికి ముఖ్యమంత్రి వచ్చే అవకాశమున్నందున అన్ని ఏర్పాట్లు ప్రణాళికా బద్ధంగా సిద్ధం చేయాలని పేర్కొన్నారు. కల్యాణ వేదిక ముందు ఏర్పాటు చేసే ఒక్కో గ్యాలరీకి ఒకొక్కరిని ఇప్పటికే ఇన్‌ఛార్జిగా నియమించామని తెలిపారు. అందరూ తమకు అప్పగించిన విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించాలని చెప్పారు. జనం తొక్కిసలాట జరగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కడప, రాజంపేట, వైపు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, ఇతర జిల్లాల నుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ స్థలం నుంచి కల్యాణ వేదిక వద్దకు భక్తులను తీసుకొచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. ఉత్సవాలకు హాజరయ్యే యాత్రికులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. పారిశుధ్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్, ట్రాఫిక్, ఆర్టీసీ, సూచిక బోర్డులు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, సిసి కెమెరాలు, అగ్నిమాపక, 108 వాహనాలు తదితర ఏర్పాట్లు ఆయా శాఖాధికారులు దగ్గరుండి చూసుకోవాలని చెప్పారు. అంతముందు ఆయన ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఆలయ పరిపాలన భవనం వద్దనున్న విశ్రాంతి గృహం, ఆలయ పరిసర ప్రాంతాలు, కల్యాణ వేదిక చేపడుతున్న ఏర్పాట్లను కలెక్టర్‌తో కలసి పరిశీలించారు. కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, జెసి సాయికాంత్‌వర్మ, డిఆర్ఓ గంగాధర్‌గౌడ్, కడప, బద్వేల్ ఆర్‌డిఒలు ధర్మచంద్రారెడ్డి, వెంకటరమణ, డ్వామా పీడీ యధుభూషణ్‌రెడ్డి, ఎఎస్‌పి కృష్ణారావు, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్‌మీనా, ఎస్ఎస్ఎ పిఒ ప్రభాకర్‌రెడ్డి, డిఎంహెచ్ఓ నాగరాజ.ఉ, సమాచారశాఖ ఏడీ వేణుగోపాల్‌రెడ్డి, జడ్‌పి సిఇఒ సుధాకర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఇ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌విబిసి సిఇఒ షణ్ముక్‌కుమార్, టిటిడి చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్‌రెడ్డి, విద్యుత్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, విజిఒ మనోహర్, డిప్యూటీ ఇఒలు నటేష్‌బాబు, సుబ్రహ్మణ్యం, గోవిందరాజన్, లోకనాథం, గుణభూషణ్‌రెడ్డి, అదనపు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

ముస్లిమ్ మైనార్టీలను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫారుక్ హుస్సేన్



మాట్లాడుతున్న ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫారుక్

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముస్లిమ్ మైనార్టీలను ద్రోహం చేస్తున్నాయని ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫారుక్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఆవాజ్ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు పి. చాంద్ బాషా అధ్యక్షత నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా మతసామరస్యాన్ని కాపాడాల్సిందిపోయి మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టి తమ ఓటు బ్యాంకు కోసం పబ్బం గడుపుతుందని విమర్శించారు. బహుళ జాతి సంస్థలకు కొమ్ముకాస్తూ దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా దోచిపెడుతుందని చెప్పారు. ఫలితంగా దేశంలో ఉన్న పేదలను ఇంకా పేదవారవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీలపైన కపట ప్రేమ చూపిస్తూ మైనార్టీలకు ద్రోహం చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో చేసిన వాగ్దానాన్ని విస్మరించారని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న వక్ఫ్ బోర్డు స్థలాలు వేలాది ఎకరాలు కబ్జా అవుతున్నా పట్టించుకోవం లేదని వాపోయారు. షాదీ ముబారక్‌కి రూ. లక్ష పదవ తరగతి చదువుకున్న వారికే ఇస్తానని మెలిక పెట్టారని విమర్శించారు. విదేశీ విద్యకుసాయం చేస్తానని ద్రోహం చేశారని చెప్పారు. ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తానని ఎన్నో వాగ్దానాలు చేసి ముస్లిం మైనార్టీల ఓట్లు కొల్లగట్టుకుని నేడు ముస్లిం మైనార్టీలను నిలువునా మోసం చేశారని ఆవేనద వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆత్మ పరిశీలన చేసుకుని ముస్లిం మైనార్టీలకు హక్కులను అమలు చేయాలన్నారు. లేకపోతే 2024 ఎన్నికల్లో ముస్లిం మైనార్టీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో ఆవాజ్ జిల్లా నాయకులు అన్వర్ బాషా సత్తార్, మహబూబ్ తార,షరీఫ్, మస్తాన్, గౌస్ పీర్ పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-పోరుమామిళ్ల టౌన్



మాట్లాడుతున్న దళిత సంఘం నాయకులు

కడప పశువర్ధక శాఖలో డిడి డాక్టర్ అచ్చెన్నను హత్యచేసి గువ్వల చెరువు ఘాట్‌లో పడేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని దళిత, ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. ఆదివారం పోరుమామిళ్ల అంబేద్కర్ భవనం లో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రపల్లె ప్రసాదరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహి ంచారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళితులపై దాడులు, హత్యలు అధికమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్న డాక్టర్ అచ్చన్న దళితులు కావడం వల్ల ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. పోలీసు వ్యవస్థ నిద్ర పోతుందా అని ప్రశ్నించారు. డాక్టర్ అచ్చన్న హత్యకు కారకులైన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలంటే పోలీసులు, సిఐడి సరిపోవని, వాటిపై దళితులకు నమ్మకం పోయిందని పేర్కొన్నారు. వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సెక్రటరీ పడిగే వెంకటరమణ , ఎంఇఎఫ్ ఎంబడి ఈశ్వరయ్య ,దళిత వేదిక జిల్లా నాయకులు చిన్న ఓబయ్య, డిహెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు పెంచలయ్య, నాయకులు పిడుగు మస్తాన్, సీనియర్ దళిత నాయకులు మద్దూరు యేసయ్య, విజయరావు, ఓబులేసు పాల్గొన్నారు.

వేతనాల కోసం ఎదురుచూపు

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు రెండు నెలలైనా అందలేదని సిఆర్‌పి హక్కుల హక్కుల సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ ఆదిమూలం శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్షలో అన్ని విభాగాల కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని తెలిపారు. అటువంటి వారికి రెండు మాసాలు పూర్తయినా వేతనాలు అందజేయకపోవడం చాలా దారుణమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు పిఆర్‌సి అమలు చేసి వేతనాలు పెంచిందని, తమకు మాత్రం వర్తింపజేయలేదని తెలిపారు. నేటికీ వేతనాలు పెంచలేదని పేర్కొన్నారు. సమగ్ర శిక్షలోని కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ (ఎంటిఎస్) ఇస్తూ మూడు జిఒలు ఇచ్చినా అమలు కాలేదని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే ఎంటిఎస్ ప్రకారం వేతనాలు పెంచాలని పేర్కొన్నారు. రాష్ట్ర , జిల్లా సమగ్ర శిక్ష అధికారులు చొరవ చూపి బడ్జెట్ వెంటనే జిల్లాలకు విడుదల చేసి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతన వెతలు తీర్చాలని తెలిపారు.

సింహ వాహనంపై

సీతారామలక్ష్మణుల అభయం



ప్రజాశక్తి -ఒంటిమిట్ట

ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం రాత్రి శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీరాముడు సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటలకు వాహనసేవ ప్రారంభమై రాత్రి 9 గంటల వరకు వాహనసేవ జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం ఎనిమిది గంటలకు స్వామివారు వేణుగాన అలంకారంలో ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు ఉదయం 8 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఆలయంలో స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో స్వామి, అమ్మవార్లకు అభిషేకం చేశారు. సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరగనుంది. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఒ నటేష్ బాబు, డిఎఫ్ఓ శ్రీనివాస్, గోపాలరావు, సూపరింటెండెంట్లు పి.వెంకటేశయ్య, ఆర్సీ సుబ్రహ్మణ్యం, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనంజయ పాల్గొన్నారు.



కేరళ వాయిద్యాల నడుమ ఊరేగుతున్న సీతారాముడు

ఒంటిమిట్ట కోదండ రామ స్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు స్వామివారు వట పత్రశాయి అలంకారంలో ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం 8 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్కబ ్జనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామి వారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించు కున్నారు. ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఆలయంలో స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో స్వామి, అమ్మవార్లకు అభిషేకం చేశారు. సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్ బాబు, ఎఇఒ గోపాలరావు, సూపరింటెండెంట్లు పి.వెంకటేశయ్య, ఆర్‌సి సుబ్రహ్మణ్యం, టెంబపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ పాల్గొన్నారు.



కోలాటం నిర్వహిస్తున్న కళాకారులు



విద్యార్థులు పరీక్ష రాసేందుకు ఏర్పాటు చేసిన బెంచీలు

పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - చాపాడు

సోమవారం నుంచి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఇఒ రవిశంకర్ తెలిపారు. మండల పరిధిలో లక్ష్మీపేటలో-1, చాపాడులో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. చాపాడులోని పరీక్షా కేంద్రాల్లో అన్నవరం, అయ్యవారిపల్లె, చియ్యపాడు, నరహరిపురం, చాపాడు ఉర్దూ, కస్తూర్బా, గాయత్రి పాఠశాలలకు సంబంధించి 252 మంది విద్యార్థులు, లక్ష్మీపేట పరీక్షా కేంద్రంలో చిన్నగురువలూరు, లక్ష్మీపేట హైస్కూల్, విజేత, స్వామి వివేకానంద పాఠశాలల విద్యార్థులు 107 మంది పరీక్ష రాస్తారన్నారు.

పోస్టల్ ఎటిఎం సేవలు పునరుద్ధరణ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు



స్థానిక మున్సిపల్ రోడ్డులో ఉన్న ప్రధాన పోస్టల్ ఎటిఎం సేవలు పునరుద్ధరణ చేశామని పోస్ట్ మాస్టర్ సుబ్బారాయుడు తెలిపారు, ఎటిఎంలో సాంకేతిక కారణాల వల్ల కొద్దిరోజులుగా అది పని చేయలదన్నారు. సాంకేతికలోపాలను సరిచేశామన్నారు. ఇక నుంచి పోస్టల్ ఖాతాదారులు ఎటిఎం సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

అమ్మవారికి ఆభరణాలు వితరణ

ప్రజాశక్తి - ఖాజీపేట



అమ్మవారికి ఆభరణాలు అందజేస్తున్న రెడ్యం, దాత

చెన్నూరు రెడ్డి గారి వీధికి చెందిన గంగసాని నారాయణమ్మ, గంగసాని శేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు గంగసాని శివారెడ్డి మండలంలోని దుంపలగట్టు అంకాలమ్మ విగ్రహానికి వెండి కిరీటం, చెవులకు భరణాలు, కళ్ల వస్తువులను ఆదివారం వితరణ చేశారు. వాటిని టిడిపి సీనియర్ నేతలు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

ఎన్నికలు ఎప్పుడు జరిగినా విజయం మాదే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా టిడిపిదే విజయమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. ఆదివారం రూరల్ పరిధిలోని ఆచారి కాలనీలో ఆయన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. పట్టభద్రులు సమగ్రమైన పరిపాలన అందించే నాయకుడు చంద్రబాబు అని గుర్తించారన్నారు. వైసిపి ఎమ్మెల్యేలు కూడా పరిపాలన విసుగు చెంది టిడిపి అభ్యర్థికి ఓటేశారని అన్నారు. కార్యక్రమంలో మార్తల వీర ప్రతాపరెడ్డి, మార్తల సుబ్బారెడ్డి, జిసి పుల్లయ్య, కృష్ణారెడ్డి, ఉండేల ఓబుల్‌రెడ్డి, స్టోర్ వెంకటేష్, దేశిరెడ్డి గురువిరెడ్డి, ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబులరెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, తమ్మిశెట్టి సురేంద్ర, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని శిల్పారామం కళావేదికపై ఆదివారం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో అలరించాయి. విస్ప్రా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాలను శిల్పారామం శివశంకర్ రెడ్డి పర్యవేక్షించారు.

ఆత్మరక్షణతోపాటు ఆరోగ్యం ముఖ్యం

ప్రజాశక్తి - పీలేరు

మార్షల్ ఆర్ట్స్ ఆత్మ రక్షణతో పాటు మన శరీరంలోని అన్ని అవయవాలను ఆరోగ్యంగా ఉంచి, బాహ్య సౌందర్యాన్ని అందిస్తుందని బ్లాక్ బెల్ట్ సినీ నటులు భానుచందర్, పీలేరు మాజీ ఎమ్మెల్యే జివి శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక కొత్తపల్లి రోడ్డులోని కెఆర్ ఫంక్షన్ హాల్లో మార్షల్‌ఆర్ట్స్ లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికేట్స్ ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకునేవారు చెడు అలవాట్లకు దూరమౌతారని అన్నారు. శరీరంలో అంతర్భాగాలన్నీ ఆరోగ్యంగా వృద్ధి చెంది, తేజస్సు పెరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన కరాటే విద్యార్థులకు బంగారు, వెండి పతకాలు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో హైదరాబాదుకు చెందిన చీఫ్ ఎగ్జామినర్ సయ్యద్ మాస్టర్, పీలేరుకు చెందిన దాము మాస్టర్, బ్లాక్ బెల్టేస్ మదనపల్లి వాసులు గోపి, ఆకాష్, రాంచరణ్, కందూరుకు చెందిన అప్సర్, పీలేరుకు చెందిన తనుశ్రీ, సుహేల్, సోమేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

కర్ణాటకలో కాంగ్రెస్‌దే అధికారం

రాయచోటి టౌన్ : కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని డిసిసి మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీఖాన్ పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కర్నాటక ఎన్నికల్లో వైసిపి, టిడిపి రెండు పార్టీలు బిజెపి మీద తమ విధేయత చాటుకుంటాయా లేదా అన్న దానిపై సస్పెన్స్ పెరుగుతోందని అన్నారు. ఇప్పటికే ఈ రెండు పార్టీల్ని బిజెపి నేతలు సంప్రదించారని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ పేర్కొన్నారని అన్నారు. దేశాన్ని సర్వనాశనం చేసిన కేంద్ర ప్రజా వ్యతిరేక బిజెపి పాలనలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు అనేక సమస్యల సుడిగుండంలో చిక్కుకొని ఆకలి దప్పికలతో అల్లాడుతుంటే బిజెపికి మద్దతు ఇస్తామని చెప్పే పార్టీలకు కొంతైనా జ్ఞానముందా అని ప్రశ్నించారు.

రోడ్లు బురదమయం

ప్రజాశక్తి - చాపాడు

గత వారంలో పడిన వర్షాలకు ప్రధాన రహదారులు, గ్రామీణ ప్రాంత రోడ్లు బురదమయంగా మారాయి. లోతట్టు ప్రాంతాలు, గ్రామీణ రహదారులు మాత్రం వర్షం నీటితో నిలుస్తూ బురదమయంగా మారుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు, ఖాళీ స్థలంలో వర్షపు నీరు నిలిచి, మురికిగా తయారవుతున్నాయి. చియ్యపాడు, చిన్నగురువలూరు పశువైద్యశాల భవనాలు వర్షానికి ఉరుస్తున్నాయి. వాటి ఆవరణలు నీటితో నిండాయి. చాపాడు ఉర్దూ హైస్కూల్లో వర్షపునీరు అధికంగా నిలుస్తోంది. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆవరణలో లోతట్టు ప్రాంతాలను గుర్తించి, వర్షపు నీరు నిలువకుండా ఉపాధి హామీ పథకం ద్వారా మట్టిని తొలగించి, మొక్కల పెంపకాన్ని చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. గుంత చియ్యపాడు గ్రామంలో రహదారులు చాలా అధ్వానంగా ఉన్నాయి. రోడ్లపై ఇంటి అవసరాలకు ఉపయోగించిన వ్యర్థ నీటిని వదులుతున్నారు.



గుంత చియ్యపాడులో అధ్వానంగా ఉన్న రహదారి

పోలీసుల తీరు మారకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

జిల్లాలో పోలీసులు వైసిపి తొత్తులుగా పనిచేస్తున్నారని, వారి తీరు మారకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి తెలిపారు. స్థానికంగా ఆదివారం ఆయన తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు చేసే వారికి తుపాకీ లైసెన్సులు ఇస్తున్నారన్నారు. పులివెందుల నియోజకవర్గంలో 180 మందికి గన్ లైసెన్స్ ఇచ్చారన్నారు. మండలాల వారీగా చూస్తే వేంపల్లిలో 39, సింహాద్రిపురంలో 28, వేములలో 11, లింగాలలో 08, పులివెందులలో 84 , తొండూరులో 03, చక్రాయపేటలో 08 మందికి ఇచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా జిల్లాలో 25 మందికి గన్‌మెన్లను ఇచ్చారన్నారు. పులివెందులలో భరత్ యాదవ్ కాల్పుల ఘటన విస్మయానికి గురి చేస్తోందన్నారు. స్పెషల్ బ్రాంచ్ పోలీసులు గన్ అవసరం లేదని తిరస్కరించినా, భరత్‌కు గన్ లైసెన్స్ ఇచ్చారన్నారు. వైసిపిలో చాలా మందిపై కేసులున్నా కూడా గన్ లైసెన్స్ ఇచ్చారన్నారు. టిడిపి వారు గన్ లైసెన్స్ కావాలని కోరితే కేసులు ఉన్నాయని తిరస్కరిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో తనకు ప్రాణహాని ఉందని చెప్పినా రెండు రోజులు మాత్రమే గన్ మెన్లను ఇచ్చారన్నారు. అవసరం ఉన్న వారికి మాత్రమే గన్ లైసెన్సు ఇవ్వాలని, ఈ విషయంలో పోలీసుల తీరుమారక పోతే త్వరలో ఆధారాలతో హై కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేస్తామని ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేసిన జగన్

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్ రాయుడు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తాము అధికారంలోకి రాగానే యువతకు ఉద్యో గాలు భర్తీ చేస్తామని, ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి రాగానే జగన్ రెడ్డి ఉద్యోగాలు కల్పించడంలోనూ, పరిశ్రమలను స్థాపించడంలోనూ పూర్తిగా విఫలమై నిరుద్యోగులను నిలువునామోసం చేశారని కమిషన్ల కక్కుర్తితో పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు పరారవుతున్నాయని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్ రాయుడు విమర్శించారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి ఉద్యోగాలు లేక రాష్ట్రంలో మూడేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డట్లు పార్లమెంటు సాక్షిగా కేంద్రమంత్రి తెలిపారని అన్నారు. సిఎంఐఇ నివేదిక ప్రకారం 2019 ఏప్రిల్ నాటికి 4.0 శాతం ఉన్న నిరుద్యోగిత 2022 డిసెంబర్ నాటికి 7.7 శాతానికి పెరిగిందని అన్నారు. టిడిపి ఐదేళ్ల పాలనలో పరిశ్రమలు స్థాపించి 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని, అప్పటి వైసిపి మంత్రి మేకపాటి గౌతంరెడ్డి అసెంబ్లీలో తెలియజేశారని అన్నారు. నాలుగేళ్ల వైసిపి పాలనలో యువతకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో సమాధానం చెప్పాలని అన్నారు. టిడిపి హయాంలో రెండు సార్లు డిఎస్‌సి నిర్వహించి 18 వేల ఉద్యోగాలు కల్పించారని చెప్పారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వ పనుల్లో కాంట్రాక్టులు కల్పిస్తామన్న జగన్ రెడ్డి ఎన్ని కాంట్రాక్టులు ఇచ్చారో ఎంతమందిని కాంట్రాక్టర్లుగా తయారు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్లను రద్దుచేసి నిరుద్యోగుల పొట్ట కొట్టారని విమర్శించారు. జగన్ రెడ్డి అసమర్థ పాలన కారణంగానే యువత భవిత ప్రశ్నార్థకంగా మారిందని, ఇప్పటికైనా యువతను మోసం చేయడం మాని వెంటనే ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు చెన్నూరు సుధాకర్, మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, తెలుగు మహిళా నాయకురాలు అనసూయమ్మ, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రేవూరి వేణుగోపాల్, మిరియాల జ్యోతి, మైనారిటీ నాయకులు అబూబకర్, జడ శివ, జ్యోతి శివ పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర ఓ కుట్ర : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

లోకేష్ చేస్తున్న పాదయాత్ర ఓ అబద్ధం, తన తండ్రి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసేందుకు కుట్రలో భాగమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఆదివారం ఏర్పాటు చేసిన డ్వాక్రా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2019లో చంద్రబాబు ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగి చెంది, అరాచక పాలన వద్దనుకుని వైసిపికి పట్టం కట్టారన్నారు. జగన్ పాదయాత్రకు లోకేష్ పాదయాత్రకు చాలా తేడా ఉందన్నారు. లోకేష్ ఎందుకు పాదయాత్ర చేస్తున్నారో ప్రజలకు వివరించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పిల్లలకు, పెద్దలకు, అవ్వలకు, తాతలకు అన్ని రంగాల వ్యక్తులకు సమన్యాయం చేస్తున్నారని తెలిపారు. సమస్యలు లేని రాష్ట్రంలో వాటి పరిష్కారం కోసం పాదయాత్ర చేస్తున్నానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో అప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీ రాణి, ఎంపిపి శేఖర్ యాదవ్, మాజీ ఉప ఎంపిపి రాజారాంరెడ్డి, ఎంపిడిఒ ఉపేంద్రరెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, వైసిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

రాష్ట్రంలో అరాచక పాలన : టిడిపి



టిడిపి నాయకులతో శ్రీనివాసులరెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్

ప్రజాశక్తి - చాపాడు

రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులరెడ్డి, మైదుకూరు ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. మండల పరిధిలోని టిఒ పల్లెలో ఆదివారం జరిగిన జాతరకు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. ప్రతి వారం రిజర్వ్ బ్యాంక్‌కు వెళ్లి అప్పు తెచ్చుకోకుండా పూట గడవని పరిస్థితి సిఎం జగన్‌కు ఏర్పడిందన్నారు. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారన్నారు. రైతులు పూర్తి నిరాశతో ఉన్నారన్నారు. గిట్టుబాటు ధర లేక పెట్టుబడి కూడా రావడం లేదన్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు లేవన్నారు. ఎక్కడ చూసినా అరాచకాలు, ప్రశ్నించే గొంతులపైన అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు అన్నవరం సుధాకర్‌రెడ్డి, మండల నాయకులు రవిశంకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్‌రెడ్డి, ప్రభాకం రెడ్డి, వీరశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

'సినిమా కథల్లో సెంటిమెంట్ కొరవడుతోంది'

సినీ నటులు భానుచందర్

ప్రజాశక్తి - పీలేరు

పాత తరం సినిమా కథ ల్లో సెంటి మెంట్ నిండుగా ఉండి ప్రేక్ష కుల హృద యా లను దోచుకునేవని, నాటి పాట ల్లోని సాహి త్యం కూడా గుండెల్లో దాచుకునేందుకు వీలుండేదని, ప్రస్తుత పరిస్థితుల్లో అవి కొరవడుతున్నాయని సినీ నటుడు మద్దూరి భానుచందర్ తెలిపారు. ఆదివారం పీలేరులో జరిగిన ఓ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో కాసేపు ముచ్చటించారు. తాను ఇప్పటివరకు 175 తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ చిత్రాల్లో హీరోగానే కాకుండా పలు విభిన్న పాత్రల్లోనూ నటించానని చెప్పారు. అలాగే ప్రస్తుతం సంగీతం నేపథ్యంలో నిర్మిస్తున్న 'మ్యూజిక్ షాప్ మూర్తి' చిత్రలో కలర్ ఫోటో ఫేమ్ సినిమా హీరోయిన్ చాందినీ చౌదరీకి తండ్రిగా నటిస్తున్నానని చెప్పారు. దీంతోపాటు 'వార్‌మెన్, రాపిడ్‌యాక్షన్‌మిషన్" చిత్రాల్లోనూ నటిస్తున్నట్లు తెలిపారు. సినిమా పరిశ్రమలో దర్శకులందరూ తనకు గురువులేనని, అందరూ తనకు ఇష్టమైన వారే అని అన్నారు. సినిమా పరిశ్రమలో మీ వారసులు ఎవరైనా ఉన్నారా లేక వస్తున్నారా అని అడిగిన మరో ప్రశ్నకు సమాధానం గా తన పెద్ద కుమారుడు జయంత్ ను తన దర్శకత్వంలో హీరోగా పరిచయం చేయనున్నట్లు చెప్పారు. అందుకు మంచి కథ కోసం చర్చిస్తున్నానని అన్నారు. రెండో కుమారుడు నిశాంత్ డాక్టరుగా వైద్యవృత్తిలో ఉన్నాడని పేర్కొన్నారు.





ఢిల్లీకి బయల్దేరిన కార్మికులు

హక్కుల సాధన కోసం చలో ఢిల్లీ

ప్రొద్దుటూరు : సమస్యల పరిష్కారాన్ని కోరుతూ స్థానిక మున్సిపల్ సంఘ కార్మికులు ఆదివారం సాయంత్రం ఢిల్లీకి బయలుదేరారు. కనీస వేతనం ఇవ్వాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించాలని, కారుణ్య నియామకం చేపట్టాలని కోరుతున్నారు. కొంతకాలంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. సంఘ గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, సంఘ కార్యదర్శి సాల్మన్, రవికుమార్, ప్రమీలమ్మ, గుర్రమ్మ, రవణమ్మ, రమాదేవి, నీతమ్మ ఢిల్లీకి వెళ్లారు.



వెంకటరమణకు బ్యాగ్‌ను అందజేస్తున్న ఎస్‌ఐ, డ్రైవర్

నిజాయితీ చాటుకున్న జీపు డ్రైవర్

ప్రజాశక్తి - వేంపల్లె

చక్రాయపేట మండలంలోని దేవరగుట్టపల్లెకు చెందిన వెంకటరమణ అనే వ్యక్తి పోగొట్టుకున్న రూ.50 వేలు నగదును జీపు డ్రైవర్ అందజేసి తన నిజాయితీని చాటుకున్నారు. దేవరగుట్టపల్లెకు చెందిన వెంకటరమణ ఆదివారం రూ.50వేలు డబ్బు తీసుకొని రాయచోటి-వేంపల్లెకు తిరిగే నాగులగుట్టపల్లెకు చెందిన జీపులో ఎక్కాడు. డబ్బు ఉన్న బ్యాగును జీపులోనే మరిచిపోవడంతో పెద్ద రెడ్డయ్య అనే జీపు డ్రైవర్ ఆ బ్యాగ్‌ను చక్రాయపేట ఎస్ఐ మల్లికార్జునరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బ్యాగు పోగొట్టుకున్న వ్యక్తి వివరాలను తెలుసుకొని వెంకటరమణకు దాన్ని ఎస్ఐ, పోలీసుల సమక్షంలో అందజేశారు. డ్రైవర్ నిజాయితీ హర్షణీయమని ఎస్ఐ మల్లికార్జునరెడ్డి అన్నారు. బాధితుడు కూడా పోలీసులకు, డ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



ట్రాఫిక్ సమస్యపై మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్, డిఎస్‌పి

జన జీవనానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలో ఎక్కడ ఎక్కడ పెడితే అక్కడ వాహనాలు ఆపి జనజీవనానికి ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పులివెందుల డిఎస్‌పి శ్రీనివాసులు హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఆయన పర్యవేక్షించారు. రోడ్డుమీద ఆపిన వాహనాల డ్రైవర్లతో డిఎస్‌పి మాట్లాడుతూ రోడ్డుకు పక్కన వాహనాలు ఆపడం వల్ల జనజీవనానికి ఇబ్బంది జరుగుతుందని, ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపితే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అలాగే ట్రాఫిక్ సమస్యల వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, దీన్ని పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి డిఎస్‌పిని కోరారు.



సత్కారం పొందుతున్న ప్రసాద్‌శర్మ సిద్ధాంతి

ప్రసాద్‌శర్మకు గణకానంద సార్వభౌమ బిరుదు


ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ప్రధాన అర్చకులుగా పని చేస్తున్న ఇంద్రకంటి ప్రసాద్‌శర్మ సిద్ధాంతికి గణకానంద సార్వభౌమ బిరుదు ప్రదానం చేశారు. ఆదివారం ఒంగోలులోని తేజస్వి జ్యోతిష్య వాస్తు వేద పరిశోధనా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల్లో భాగంగా పంచాంగ రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉగాది పురస్కారాల్లో ఇంద్రకంటి ప్రసాద్‌శర్మ సిద్ధాంతికి బిరుదు ఇచ్చి సత్కరించారు. అనంతరం ప్రసాద్‌శర్మ మాట్లాడుతూ బిరుదు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. తేజస్వి జ్యోతిష్య వాస్తు వేద పరిశోధనా కేంద్రం వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్‌ఆర్ ప్రెస్‌క్లబ్‌కు చెక్కు అందజేత

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందులలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వైఎస్‌ఆర్ ప్రెస్‌క్లబ్‌కు వైఎస్ జగనన్న దళ అధ్యక్షులు దొండ్లవాగు భవ్య రూ.99,999 చెక్కును ఆదివారం క్లబ్ అధ్యక్షులు మాచిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మురళికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్‌ఆర్ పెస్‌క్లబ్ సిద్ధాంతాలు నచ్చడంతో ఈ మొత్తాన్ని ఇచ్చానన్నారు. పాత్రికేయులు కలిసికట్టుగా పని చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పులివెందులలో ప్రెస్‌క్లబ్ మొదటసారిగా ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. అనంతరం ప్రెస్‌క్లబ్ తరపున చంద్రమోహన్‌రెడ్డి, మురళి ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ప్రెస్‌క్లబ్‌కు చెక్కును అందజేస్తున్న భవ్య

నేటి నుంచి ఒంటిపూట తరగతులు

కడప అర్బన్ : డాక్టర్ వైఎ స్‌ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో ఈనెల 3 నుంచి ఒంటిపూట తరగతులు నిర్వహిస్తున్నట్లు విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి. సురేంద్ర నాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తరగతులు నిర్వ హించనున్నట్లు పేర్కొన్నారు. పరిపాలన విభాగం 10 నుంచి 5 గంటల వరకు పనిచేస్తుందన్నారు.

యువతను మోసగించడం సిఎం జగన్ నైజం

ప్రజాశక్తి - కడప అర్బన్

యువతను మోసగించడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నైజంగా మారిందని టిడిపి కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్ బాబు విమర్శించారు. ఆదివారం టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలు రాలేదని తెలిపారు. వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి యువతకు చేసింది శూన్యమని చెప్పారు. వారిని నమ్మించి నట్టేట ముంచారని విమర్శించారు. నాలుగేళ్లుగా ఒక్క డిఎస్‌సి కూడా లేదని, యువతకు ఉపాధి లేదని, ప్రతి సంవత్సరమూ జాబ్ కాలండర్ ఇస్తానని నిరుద్యోగ భృతి వారికి దూరం చేశారని పేర్కొన్నారు.రాబోవు ఎన్నికల్లో తప్పకుండా ప్రజలు టిడిపిని గెలిపించాలని చెప్పారు. సమావేశంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సి.యస్.నాసర్ ఆలీ, 27డివిజన్ ఇన్చార్జ్ జలతోటి అనితా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అమీర్ బాబు